# తల్లిదండ్రులూ మారండి!

ఉమర్



దశరథరామయ్యగారు స్కూలుకు వెళ్ళేసరికి ఒక గొప్పవార్త అందింది అంతే – వెంటనే పట్టరాని ఆనందంతో తలమునకలౌతూ పరుగులాంటి నడకతో ఇంటికి చేరారు

"సుజాతా! ఒసే పిచ్చిమొద్దా ఎక్కడున్నావే? ఓసారి తొందరగా వస్తావూ?" అని గట్టిగా కేకపెట్టారు దశరథరామయ్యగారు

ప్రొద్దున వెళ్తే సాయంత్రంగాని రాని మనిషి వెళ్ళి వెళ్ళగనే వచ్చేశారేమిటా అని మనసులో భయపడుతూ వచ్చారు సుజాతమ్మగారు. కాని ఆయన్ని చూచిన తర్వాత మనసులోని భయాలు పటాపంచలైనాయి కారణం – ఆయన ముఖంలోని పట్టరాని ఆనందం

గభాల్న సుజాతమ్మ దగ్గరకు వచ్చి 'సుజాతా! నేను చెప్పలా! ఆ దేముడు మనల్ని కరుణిస్తాడని. సరిగ్గా అలాగే జరిగింది చూడు ఇవేంటో తెచ్చా!" అంటూ చేతిలోని పేపర్ను చూపించారు వగరుస్తూ

"అయ్యో రామా! ఇదేం చోద్యమండీ? అందులోని విషయాల్ని చెప్పకనే ఎలా తెలుస్తాయను కున్నారు?' అన్నారు ఆశ్చర్యంగా సుజాతమ్మగారు

ఆమె ఎప్పుడూ అంతే దశరథరామయ్యగార్ని నిరుత్సాహ పరచి ఆనందించడం ఆమెకు ఒక సరదా

కాని రెట్టించిన ఆనందంతో 'ఆ' అవును గదూ' నేను ఉత్తమ ఉపాధ్యాయ బహుమతికి ఎన్నికైనా నట నన్ను ఢిల్లీకి ఆహ్వానిస్తుందే ప్రభుత్వం పదివేల రూపాయల్ని బహుమతిగ ఇస్తుందట చూశావా ఎంత సంతోషకరమైన వార్తో" అని కొంచెం సేపు విశ్రాంతికని ఆగారు

తిరిగి అమ్మయ్య ఈ డబ్బుతో ఆ అప్పును కాస్త తీర్చేయవచ్చు " అని యింకా ఏదో చెప్పబోతుంటే "పోస్ట్!" అన్నకేక వినబడింది 'ఇదిగో సుజాతా! ఆ ఉత్తరాన్ని అందుకో. అబ్బాయిగాని వ్రాశాడేమో అన్నారేగాని ఆయనే ఆతృతగా ఎదురు వెళ్ళి ఆ ఉత్తరాన్ని లాక్కొన్నట్టుగ అందుకొని గబ గబా లోనికొచ్చి మడత కుర్చీలో కూర్చొని కళ్ళజోడు సర్దుకుంటూ లోలోపల చదవసాగారు. ఉత్తరం చదవడం ముగించిన ఆయన ముఖంలో నీలి మేఘాలు ఆవరించాయి సుజాతమ్మగారు మాటా మంతీ లేకుండా కూర్చున్న ఆయన చేతుల్లోంచి ఆ ఉత్తరాన్నందుకొని కంగారుగా చదవసాగారు.

"పూజ్యులైన నాన్నగారికి,

నమస్కారములు మీ రందరూ క్షేమమని తలుస్తాను మీరు వ్రాసిన ఉత్తరం అందింది. విషయాలు తెలిశాయి. కాకినాడ సంబంధం తాలూకు ఫొటో కూడ అందింది. అమ్మాయి నాకు నచ్చింది.

ఇకపోతే మీరు యీ విధంగా ఎందుకు మారారో అర్థం కావడంలేదు అక్కపెళ్ళికి ముందు స్త్రీ జనోద్ధరణ, కట్నాలను ద్వేషిస్తూ ఎంతలా ఉపన్యసించేవారు. హఠాత్తుగా యీ విధంగా ఎందుకు మారారో తెల్సుకోలేకపోతున్నా.

నాన్నా! అక్కపెళ్ళికి ముందు మీరన్నమాటలు జ్ఞాపకం తెచ్చుకోండి. "దేశంలో కట్నం లేకుండా

పెళ్లాడటానికి ముందుకు వచ్చే యువకులే లేరా?" అని ఎంతో ఆవేదనతో అన్నమాటలు యీనాటికి నా చెవుల్లో మ్రోగుతూనే ఉన్నాయి అటువంటిది తిరిగి మీరే కట్నాన్ని ఆశిస్తున్నారంటే నమ్మబుద్ధిగాలేదు సరిగదా చాలా ఆశ్చర్యంగ ఉంది

మీరు నన్ను కొన్ని ఆశయాలను పరిధిగా ఏర్పరచుకొని జీవించాల్రా" అంటూ సలహా లిచ్చేవారు. మీ మాటకు విలువనిచ్చి నా జీవితంలో కొన్ని ప్రిన్సిపుల్స్ ఏర్పరచుకొన్నాను. వాటిని చాలవరకు ఆచరించాను కూడ.

నాన్నా! నేను కట్నం తీసుకోను. నా ఆదర్శాలకు ఒక రూపాన్ని ప్రసాదించండి అక్కపెళ్ళినాటి జ్ఞాపకాలు నన్ను మనిషిగ నిలబెట్టి ఆలోచింప జేశాయి ఆదర్శాలను చిగురింపజేశాయి ఆదర్శాలు చట్టు బండా అనికొట్టి పారేయక నన్నొక మనిషిగ సమాజంలో గుర్తింపు నివ్వండి. ఇదివేరే స్వార్థ బుద్ధితో వ్రాస్తున్నది కాదు ఆ చిగురించిన ఆదర్శాలు శాఖోప శాఖలుగ వ్యాప్తి చెందాలని ఆశిస్తున్నా. నాన్నా! మీరే నా ఆదర్శాలను తీర్చిదిద్దగల సమర్థులు.

నాన్నా! మీ మనసు మార్చుకోనట్లైతే మీరు చెప్పినట్లే నడచుకొంటాను. కాని ఆనాటినుండే నేను నాభార్య మనిషిని ఎందుకంటె ఆమె నన్నెంతో కష్టపడికొన్నది కాబట్టి ఆపై ఆమె యిష్టాలపైనే నడచుకొంటాను.

నాన్నా! నన్ను బలవంతంగా అమ్మ చూస్తున్నారు. ప్రాణమైనా యిస్తాగాని నా వ్యక్తిత్వాన్ని మాత్రం కోల్పోలేను. మీ కొడుకు భవిష్యత్తును మీరే కాపాడాలి. నా మనసు మీరు తెలుసుకుంటారని భావిస్తాను.

మీ కుమారుడు

అభిషేక్"

ఉత్తరాన్ని రెండుసార్లు చదివారు సుజాతమ్మ గారు పాపం ఆమెకు నీరస మావహించింది భర్తవైపు చూసారు. దశరథరామయ్యగారు కిటికీ లోంచి శూన్యంలోకి చూస్తున్నారు. ఇటు తిరిగి భార్యవైపు "చదవటమైందా?" అన్నట్లు చూశారు తలూపారు. సుజాతమ్మగారు ఉత్తరాన్ని మడచి యిచ్చేస్తూ. "ఏమిటండీ ఇది?" అన్నారు

"చూడు సుజాతా' పిల్లలు పెరిగి పెద్దవాళ్లవు తున్నారు వాళ్ళు తమకంటూ కొన్ని అభిప్రాయాల నేర్పరచుకొంటున్నారు. వాళ్ల మనసులను కష్ట పెట్టకూడదు ఆ రంగనాథుడేమి చేయబూనాడో వేచి చూద్దాం' అన్నారు దశరథరామయ్యగారు.

"ఏమిటండి' అలాగని ఊరుకుంటి ఎలాగండి? మన శృతకీర్తి పెద్దదైంది. దాని పెళ్లి బాధ్యత కూడ మన మీదుందండి. అసలే పెద్దదాని పెళ్లి ఖర్చుల్లో పదివేలు అప్పుపడ్డామా? వీడు ఆదర్శాలంటూ కట్నం తీసుకోకపోతే చిన్నదాన్ని పెళ్లెట్టా జరిగేను? ఆ అప్పెలా తీరేను? మీరు చూస్తే రెండునెలల్లో రిటైరు కాబోతున్నారు' అంటూ కన్నీరు. పమిటకు తుడుచుకొని మళ్లీ నిశ్చలంగా యిలా అన్నారు – "వాణ్ణి పిచ్చి పిచ్చి ఆలోచనలు చేయవద్దని ఒక

## తల్లిదండ్రులూ మారండి

ఉత్తరం ఘాటుగా వ్రాయండి వాడికి మీ మాటంటే మహా గురి

అందుకు నిర్వేదంగా నవ్వి " అవును సుజాతా! నీవు చెప్పింది నిజమే. వాడికి నా మాటంటి చాలా గురి ఉంది కాబట్టే వాడు అలా మారేడు మళ్లీ వాడి మనసు మార్చడం ఏమంత మంచి పద్ధతికాదని నా అభిప్రాయం. పరిస్థితంతా అయోమయంగా ఉంది. ముందే అంతా ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చి ఉత్తరం వ్రాసానా! అందుకు వాడి జవాబు చూసావుగా పైగా వాడు కట్నం తీసుకుంటి పెళ్లాం చెప్పు చేతల్లో ఉంటాడట అవును పార్వతీ' వాడు చెప్పినట్లే నేను మారాను. ముందు ఆశయాలంటూ ఎగిరేవాణ్ణి. కాని నేనే ఈ నీచపు పనికి పాల్పడ్డాను. ఇది క్షమార్హం కాదే. నాని నాకు బుద్ధి చెప్పాడు" అంటూ తల పంకించారు దశరథరామయ్యగారు.

"ఏమండీ! మీకేమైనా మతిపోతుందా? మనమీదున్న బరువుబాధ్యతల్ని మర్చిపోతున్నారా? అయినా దేశంలో కట్నం తీసుకునేది మన మొక్కరమే కాదుగదా? ఈరోజు వీడు కట్నం తీసుకోనట్లైతే కీర్తికూడా ఎవరన్నా కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తారా? అయినా వాడికివన్నీ ఏం తెల్సండి పసి వెధవ ఏదో కూస్తాడు మనం సర్ది చెప్పాలిగాని ముందిది తీసుకొని వాడికి వ్రాయండి" అంటూ కార్డు నందించారు సుజాతమ్మగారు

దీర్ఘంగా నిట్టూర్చారు దశరథరామయ్యగారు "అవును సుజాతా! నీవు చెప్పిందీ నిజమే మనం కట్నాన్ని స్వార్థంతో తీసుకోవడంలేదు ఏదో కీర్తి పెళ్లికోసమేగా పైగా వాడికి బాధ్యతలు లేవు కాబట్టే వాడలా వ్రాయగలిగాడు ఆ విషయమే వాడికి వ్రాస్తాను" అన్నారు నిశ్చలంగా నుదిటికి పట్టిన చమట తుడుచుకుంటూ ఉత్తరం వ్రాయ సాగారు వ్రాయడం ముగించి చదవసాగారు–

"చిరంజీవి అభిషేక్‌కు

మీనాన్న వ్రాయునది క్షేమమా బాబూ! మా అందరి ఆరోగ్యాలు దేవుడి దయవల్ల బాగానే ఉన్నాయి. నీ జాబు అందింది మొదట చాల సంతోషించాము కాని మా మీదున్న బరువు బాధ్యతలు జ్ఞప్తికి వచ్చి చాల విచారించాము

బాబూ! ఇది చాలా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి వ్రాస్తున్న ఉత్తరం చదువుకొని అర్థం చేసుకో

నీ కట్నం విషయంలో మేం తీసుకున్న నిర్ణయం ఒకనాటిదికాదు చాలా రోజులు నిద్రాహారాలు మాని తీసుకున్న నిర్ణయం. ఇప్పటికే మేం ముసలివాళ్ల మయ్యాము మా మీ దింకా చాల బాధ్యత లున్నాయి. అవి గుర్తొచ్చి నప్పుడల్లా అన్నం సహించదు అవి నీకంతగా కష్టంగా తోచకపోవచ్చు కాని ముసలి వాళ్లమైన మాకు చాలభారం.

నీవు కట్నం తీసుకోనట్లైతే నీ చెల్లెలి భవిష్యత్తును ఒకసారి ఆలోచించు దానికి కట్నం క్రింద ఏమివ్వగలనో ఆలోచించు అప్పులు బాధ్యతలు తప్ప నాదగ్గరేమి లేవనే సంగతి నీక్కూడా తెలుసు కాబట్టే నీకట్న రూపేణ తీసుకునే యాభైవేలలో అప్పు తీసేయగా మిగిలే నలభైవేలతో నీ చెల్లెలి బాధ్యతను తీర్చుకుందా మనుకుంటు న్నాము మేము అందరి తల్లిదండ్రుల మాదిరిగనే ఆలోచించా ననుకొంటాము

నన్ను తీర్చిదిద్దు నాన్నా అంటున్నా నిన్ను పెడత్రోవ పట్టిస్తున్న మన పరిస్థితుల్ని అర్థం చేసుకో ఒక్క గా నొక్క కొడుకువైన నీపై ఎంతో ఆశతో ఉన్నాము. మా ఆశలను వమ్ముచేస్తూ ఏ నిర్ణయం తీసుకోనని మాటివ్వుబాబూ! నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తుంటాను.

ఉంటాను బాబూ!

నీ

అభాగ్యపు తండ్రి

దశరథరామయ్య"

# ఇదే నా ప్రతిజ్ఞ

ఎదలోని భావాలు ఉక్కిరి బిక్కిరౌతుంటే
కళ్లలోని నీటి తెరలను అదంతొలగించుకొని
కంఠంలోని గాద్గదికత అధిక మౌతుంటే
ఎలుగెత్తి పాడాలనుకొన్నానుమధుర గీతి నీకై

వసంత ఋతువు వెళ్లిపోతోందని
కోకిల తనగళం మూయ బోతోందని
చెట్లు మోడులై శిశిర మాసన్న మౌతోందని
నీముందు వినమ్రతతో విన్నవించాలని

ఇన్నాళ్ల నీ జీవన రాగంలోని
అపశ్రుతులను సరిచేసి నీ మనస్సులో
నా రాగాన్ని ఆలపించి నీలోని కరినుణ్ణి
అమృత ప్రాయునిగా మార్చాలని

నిరాసక్తతో, నిర్లిప్తతతో నిర్విరామంగా
కడలిలోకి చొచ్చుకొనే నీ జీవిత నౌకను
నా తీరంలోకి నడిపించాలని, నీ నావకు
చుక్కానినై నీలో ఆశలు పెంపొందించాలని

నీ గంభీరాకృతి చూచిన తరుణంలో
వ్యథతో వ్రయ్యలైన నీ హృదయావశేషాలను
ఒకట చేర్చి ఎండిన ఆలోతుల్లో శివగంగనై
చిందువేయాలని, ఎన్నెన్నో ఆశలల్లుకొన్నాను

నా హృదయం తత్తరపాటుతో వదలిన
ఈ చిరుపదాలనే రతనాల మూటలాకట్టి
నీ ముందు మురిపెంతో విప్పాలనుకొన్నాను
నీలోని తన్మయత్వాన్ని చూడాలనుకొన్నాను

నా ప్రయత్నం ఫలించలేదని, ఫలించదని ఎంచకు
ఈనాడు గాకుంటే మరేనాటికైన నీ కంచుకోటలో
నేను ప్రవేశించి, నీలోని పాషాణాన్ని కరగించి
నీ హృదయరాజ్ఞినై నిల్చి నారాగం విన్పిస్తా!

ఇదే నా ప్రతిజ్ఞ!

–రత్నమాల

చదవడం ముగించి "ఎలా ఉంది?" అనడిగారు దశరథరామయ్యగారు. సంతృప్తిగా తలూపారు సుజాతమ్మగారు.

దశరథరామయ్యగారు ఒక బడిపంతులు. సుజాతమ్మ ఆయనకు తగిన యిల్లాలు. ఆయనకు ఇద్దరు కూతుళ్ళు ఒకే ఒక్క కొడుకు. పెద్దకూతురు పద్మ పెళ్ళి చేయగా ఆయన పదివేలు బాకీపడ్డారు. కొడుకు అభిషేక్ కట్నం ద్వారా అప్పు తీర్చేసి శృతకీర్తి పెళ్ళిచేసేద్దాం అనుకున్నారు. నిజాని కాయనకు కూడా కట్నం తీసుకోవాలని లేదు. కాని పరిస్థితులకు తలవంచక తప్పలేదు.

అభిషేక్ దశరథరామయ్యగారి ఏకైక పుత్రుడు. ఎంతో కష్టపడి చదివి ఇంజనీరింగ్ సీటు తెచ్చుకొని చదివి చివరకి ఏదో కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తూ రెండువేలు నెలకు సంపాదిస్తున్నాడు. అతనికి ఆశయాలంటే తగని ప్రీతి. ఆదర్శంకోసం తన ప్రాణాన్ని కూడా లెఖ్ఖ చేయడు.

రోజులు భారంగా గడుస్తున్నాయి.

సరిగ్గా నాల్గు రోజులకు కొడుకునుండి ఉత్తరాన్ని అందుకున్నారు దశరథరామయ్యగారు. ఉత్సాహంతో ఆసక్తితో చదవసారు.

"నాన్నగారికి నమస్కారములు నా నిర్ణయం మారదు. నన్ను క్షమించండి." అంతే! ఆయన ఉత్సాహం నీరుకారిపోయింది. మొఖం వెలవెల బోయింది. తిరిగి చదవసాగారు. "పోతే మీకొక శుభవార్త. మా ఆఫీసులో నే ప్రదీపనే స్నేహితుడు ఎ. ఇ. గ పనిచేస్తున్నాడు. అతను మీరు, శృతకీర్తి యిక్కడకు వచ్చినప్పుడు ఒకసారి చెల్లిని చూశాడట.

అప్పుడే చెల్లాయిని వివాహమాడాలని నిశ్చయించుకున్నాడట. అతని యింట్లో అందరూ ఒప్పుకున్నారట. నాతో చెప్దామనుకున్నాడట. కాని కుదరలేదట. నిన్ననే ఆ విషయం నాతో చెప్పాడు. కానీ కట్నం కూడా ఆశించబోడట. కారణం బాల్యం నుండి కష్టాల్లో పెరగటంవల్ల కట్నం పట్ల విముఖత చూపుతున్నట్లు నాతో చెప్పాడు. మొదట సంతోషించినమాట నిజమేగాని పైకి బెట్టుగా మా నాన్నగారి నడిగి వారి నిర్ణయం తెలుసుకొని చెప్తానని అతని ఫోటో తీసుకున్నాను. అది కూడా ఇందులో పంపుతున్నాను." వెంటనే కవర్లోపల ఉన్న ఫోటోను చూసి భార్యకిచ్చాడు. ఆయన ముఖం వెయ్యి క్యాండిల్ బల్బులా వెలిగిపోయింది. తిరిగి ఉత్తరంలోకి తలదూర్చి చదువసారు.

"ఫోటో చూశారనుకుంటాను శృతకీర్తికి తగినవరుడు. అందగాడే కాకుండా బుద్ధిమంతుడు కూడాను అన్నీ తెల్సుకొనే వ్రాశాను."

సుజాతమ్మగారు అప్పుడే అమ్మాయి పెళ్ళి బాధ్యత తీరినట్లుగ నవ్వుతూ ఆనందంగా విన సాగారు.

"ఇంతకీ అబ్బాయి వివరాలు చెప్పలేదను కుంటాను. అబ్బాయికి మన కులం, గోత్రం, శాఖ అన్నీ కలిశాయి. చిన్నప్పుడే తండ్రిని కోల్పోవటం వల్ల చాల కష్టపడి చదువుకొని పైకి వచ్చాడు. వంశము కూడా గౌరవ ప్రదమైనదే."

భయాలన్నీ తీరిపోయాయి దశరథరామయ్యగారికి. "ఇకపోతే నా విషయం – నేను కట్నం తీసుకోనవసరం లేదనుకుంటా – ఎందుకంటె కీర్తి పెళ్ళి సులువైంది గదా. ఇకపోతే శృతకీర్తి పెళ్ళి ఖర్చులన్నీ నేనే భరిస్తాను."

"ఆనందం! ఇంకేం – నువ్వే భరిస్తానంటే నీ కట్నం విషయంలో ఇంకా ఆలోచనేమిటోయ్" మనసులో అనుకుంటూ పైకి అనేశారు దశరథరామయ్యగారు.

"చెల్లాయికి పెళ్ళి సందర్భంగా శుభాకాంక్షలు. ఇంతకీ మీకు, అమ్మకు, కీర్తికి ప్రదీప్ నచ్చాడను కుంటాను.

మీ కుమారుడు

అభిషేక్"

"చూశావా సుజాతా! పసి వెధవనుకున్నామా! వాడి చేష్టలు చూశావుగా! చెల్లిలి పెళ్ళి బాధ్యత తనే వేసుకున్నాడు పైగా ఖర్చులు కూడా తనే చూసు కుంటాడట. ఎలాగైనా వాడు యీ కాలంలో పుట్టవలసినవాడు కాదే. అయినా వాడెవరి కొడుకను కున్నావ్!" అన్నారు ఉత్తరం మడతపెడుతూ కించిత్ గర్వంగా. సుజాతమ్మగారికి కూడ చాల ఆనందంగా ఉంది.

కిటికీచాటునుండి అంతా విన్న శృతకీర్తి మనసులో నే అన్నయ్యకు అభివాదం చేసింది. తన అదృష్టానికి తనే మురిసిపోయింది. సుజాతమ్మగారి


# సైన్స్ నాలెడ్జ్ పుస్తకాలు మీరూ చదివారా!

1) వేలాది పాఠకుల కోరికపై మరింత ఎక్కువ సమాచారంతో ద్వితీయ ముద్రణలు వెలువడినవి.

2) "సైన్స్ సాహిత్య" అమ్మకాలలో సంచలనం సృష్టించి, అన్ని తరహాలకు చెందిన పాఠకుల ప్రశంసలు పొందినవి.

3) అనేకమంది ఉపాధ్యాయ సోదర, సోదరీమణులకు, స్టూడెంట్స్‌కు మార్గదర్శకములైనవి.

సైన్సు రచనలకే భాష్యం చెప్పిన శ్రీ జమ్మి కోనేటిరావు, M Sc, మరియు శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మ, M. Sc B. Ed., గార్ల అపూర్వసృష్టి.

**సైన్స్ నాలెడ్జ్ – 1వ భాగము** రు. 10-00
(నక్షత్రాలు, వాటి శక్తి, హేలీ తోకచుక్క దీనివలన కలిగే పరిణామాలతోపాటు అనేక ఖగోళ రహస్యాలను ఛేదించేన డిక్షనరీ)

**సైన్స్ నాలెడ్జ్ – 2వ భాగము** రు. 10.00
(ఈ సృష్టిలోని అనేక వందల క్రూర, సాధారణ జంతువుల ఉనికి, వాటి సంరక్షణ గురించి తెలిపే యానిమల్ గైడ్)

**సైన్స్ నాలెడ్జ్ – 3వ భాగము** రు. 13.00
(మానవుని పుట్టుక–పరిణామం గురించి పరిశోధించిన శాస్త్రీయ గ్రంథం)

**సైన్స్ నాలెడ్జ్ – 4వ భాగము** రు. 10-00
(ప్రపంచ భవిష్యత్తు జన్యుశాస్త్రంమీద ఎలా ఆధారపడింది, జెనెటిక్ ఇంజనీరింగ్‌వలన అనేక రంగాలలో సాధించిన అభివృద్ధి డాక్టర్లకే అంతుబట్టని క్యాన్సర్ నివారణోపాయం మొదలగువాటిని గురించి పరిశీలించి తెలుగులో వ్రాయబడిన మొట్టమొదటి పరిశీలనాత్మక పుస్తకము.

**సైన్స్ నాలెడ్జ్ – 5వ భాగము** రు. 10-00
(ప్రకృతిలో కనిపించే అనేక విషయాలకు శాస్త్రీయ వివరణ ఇచ్చిన సైన్స్ ఎన్‌సైక్లోపీడియా)

**సైన్స్ నాలెడ్జ్ – 6వ భాగము** రు. 10.00
(లేసర్ కిరణాలతో ఎటువంటి మొండి వ్యాధులనైనా తగ్గించటం సాధ్యమా? న్యూట్రానులు కణాలా? తరంగాలా? నిర్మానుష్యమైన రోదసి: నిశ్చలమైన సాగరాలు రేపటి మానవుని అవసరాలు తీర్చగలవా? ఇలాంటి భౌతికశాస్త్ర విషయాలను అందరికీ అర్థమగు రీతిలో తెలుగులో మొదటి సారిగా రచించిన సైన్స్ రిఫరెన్స్)

**సైన్స్ నాలెడ్జ్ – 7వ భాగము** రు. 10-00
(సూర్యుని లోపలి ఉష్ణోగ్రత ఎంత? ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపుట ఎలా? రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది? ఇలాంటివి ఎన్నో అంతరిక్ష రహస్యాలను వెలికి తీసిన సైన్స్ డైజెస్ట్)

జాతీయ బహుమతి గ్రహీత శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మగారి నూతన పరిశోధనలు

**విశ్వ దర్శనం** రు. 11.00
(సముద్రాలు కదులుతున్నాయా? ఖండాలు జరుగుతున్నవా? సాగర గర్భంలోని వింతలు – విశేషాలు ఏమిటి? జీవరాశి అనేది భూమిమీద ఎలా మొదలవుతుంది. తుఫానులు, భూకంపాలు ఎలా సంభవిస్తాయి. ఇలాంటి ఎన్నో విషయాలకు సరైన సమాధానం 'విశ్వదర్శనం' చదివితే తెలుస్తాయి)

**కొత్త శక్తి జనకాలు** రు. 7-50
(కొత్తగా ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల కార్యక్రమంలో అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడిన 'గోబర్ గ్యాస్' తయారు చేసే విధానం. దాని వలన కలిగే ఇతర లాభాలు. ఈ విధానానికి ప్రభుత్వ సహాయం ఎలా లభిస్తుంది తెలియచెప్పే ఈ రచన కేంద్ర ప్రభుత్వ జాతీయ బహుమతి పొందినది)

అన్ని బుక్‌స్టాల్స్‌లోను దొరుకును
లేదా మాకు వ్రాయండి
అడ్వాన్సులేని ఆర్డర్లు
అంగీకరించబడవు.

## భార్గవి బుక్ లింక్స్

శ్రీపతి సూర్యనారాయణ వీధి, ఎ. వి. రాఘవయ్య పార్కు ఎదురు,
గవర్నర్‌పేట, విజయవాడ-520002.

# ధర్మపథం




## జ్ఞాన, కర్మ మార్గాలు

ముక్తిని పొందుటకు భక్తి, జ్ఞాన, కర్మమార్గాలు తగిన సాధనాలు. వీటిలో ఏ పద్ధతినయినా మోక్షాన్ని సాధించవచ్చునని తత్వజ్ఞుల అభిప్రాయం. అయితే జ్ఞాన మార్గాన్ని అవలంభించే వారికి భక్తితో గాని, కర్మలతో గాని ప్రసక్తి లేదని అనుకోకూడదు. అవి అప్రధానాలుగా ఉంటాయి. భగవంతుని పాదాలు పట్టుకుని "త్వమేవ శరణం మమ" అను నిశ్చయ బుద్ధిగల భక్తులు తమకు జ్ఞానంతో గాని, కర్మలతో గాని నిమిత్తం లేదని భావించవచ్చును. ఆటవికులు మున్నగువారి మూఢ భక్తికి తృప్తిపడి వారిని భగవంతుడు అనుగ్రహించినట్లు పురాణగాథలు చెప్తున్నాయి. అలాటి సందర్భాలు చాలా అరుదుగా కానవస్తాయి.

కేవలం భక్తి మార్గాన్నే ఆధారంగా చేసుకోని వారు కర్మ మార్గాన్ని అవలంబిస్తారు. తమకు విహితాలైన కర్మలను యధావిధిగా ఆచరించడం వారి పద్ధతి. ఆ మార్గాన్ని అనుసరించినా, వారికి జ్ఞానంతో ప్రమేయం లేకపోలేదు. "బ్రహ్మ సత్యం, జగన్మిథ్యా" అని తెలుసుకొని ఆత్మను గురించి తగిన అవగాహన ఉన్నప్పుడే వారి కర్మాచరణ సక్రమంగా కొనసాగుతుంది. శ్రీకృష్ణభగవానుడు ఆత్మ తత్వాన్ని వివరణగా బోధించిన తర్వాతనే అర్జునుడు, దానిని బాగుగా గ్రహించి, భగవానుని ఆదేశానుసారం కర్మాచరణకు సంసిద్ధుడైనాడు. "నష్టో మోహః స్మృతిర్లబ్ధా" అని తన అజ్ఞానం నశించి తత్వం అవగాహన అయినదని తన గురుబంధు మిత్రుల నెదిరించి యుద్ధానికి పూనుకొని విజయం సాధించాడు.

"పక్షి బాగా ఎగరడానికి, దానికి రెండు పార్శ్వాలయందును రెక్కలు ఉంటాయి. రెండు రెక్కలూ సరిగా ఉన్నప్పుడే అది ఎగరగలదు. ఒక్క రెక్క మాత్రం ఉంటే ఎగరడం సాధ్యంకాదు. ఆ విధంగానే ముక్తిని పొందడానికి జ్ఞాన,కర్మ మార్గాలు రెండున్నూ అవసరమే" అని తత్వజ్ఞుల అభిప్రాయం. దీనిని గ్రహించి సంసార బంధ విముక్తికి పాటుపడేవారు తదనుగుణంగా నడుచుకోవలసి వుంటుంది.

**–బులుసు వేంకట రమణయ్య**

---

ముఖంలో కూడా తెలియని ఆనందం గోచరించింది. చివరికి తనే తేరుకొని" అమ్మాయ్! కీర్తి! ఇట్రా తల్లీ. ఈ ఫొటోలోని అబ్బాయి నచ్చాడో లేదో చెప్పు కొంచెం" అంటూ లాలనగా పిల్చారు.

నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ తల్లివద్దకు వచ్చింది. ఆమె కళ్ళు సిగ్గుతో నేలవాలి ఉన్నాయి. అసలే అందంగా ఉండే కీర్తి సిగ్గుతో వాలిన కళ్ళతో యింకా అందంగా కన్పించసాగిందాయన కళ్ళకు. "కీర్తిని ఎదురు కట్నమిచ్చి మరీ చేసుకుంటామనే వారుకూడా వస్తారు. అంత అందమైంది మా అమ్మాయి" అని మనసులోనే దీవించారు దశరథరామయ్యగారు. "చూశారా! అమ్మాయి ముఖంలో అప్పుడే పెళ్ళి కళ వచ్చేసింది" అంటూ నవ్వారు సుజాతమ్మగారు.

సిగ్గుపడుతూ తండ్రి చేతిలోని ఫొటో మ తీసుకొని లోపలికి పరుగెత్తింది

"ఏమిటో అమ్మాయి వరస? తన అభిప్రాయం చెప్పమంటే అలా పరుగెత్తిందేం?" అన్నారు ఆశ్చర్యంగా దశరథరామయ్యగారు, "లేకపోతే మీ ముందు సిగ్గువిడిచి ఎలా చెప్తుందనుకున్నారు

## తల్లిదండ్రులూ మారండి

అది నాబిడ్డండోయ్" అంటూ అనుసరించారు సుజాతమ్మగారు

"అవును నువ్వు మహాసిగ్గరివిగదూ!" అని నవ్వుతూ మరల కుర్చీలోంచి లేచి ఎదురుగా గోడమీదున్న ఫొటో దగ్గర కెళ్ళి నమ్రతగా చేతులు జోడించి "రంగనాథా! ఎక్కడో నడి సముద్రంలో ఆదిశేషుడిపై పరుండి నీ భార్యచే కాళ్ళు పట్టించుకుంటూ అర్ధనిమీల నేత్రాలతో నాలాంటి దీనుల గాథలను చూస్తున్నావా స్వామి! దీనబాంధవా! కష్టాల కడలినుండి గట్టెక్కించి నా కథను కంచికి చేర్చావుగదా! నెకెలా కృతజ్ఞతలు తెల్పాలయ్యా? అలాగే కీర్తి పెళ్ళికూడ చేశావంటే సుజాతతో సహ వచ్చి నీ దర్శనభాగ్యం చేసుకుంటాను స్వామి!" అని మనసులో భక్తిగా మొక్కుకున్నారు.

"ఏమండీ! అమ్మాయి ఒప్పుకుందండీ!" అంటూ సుడిగాలిగా వచ్చారు సుజాతమ్మగారు మహదానందంగా. "నిజమా సుజాతా! శుభం. ఇంకేం మన కీర్తి పెళ్ళికూతురైనట్లే గదా మరి! కీర్తి పెళ్ళికి ఎంత అందోళన చెందాము అసలౌతుందా? కాదా? అన్నంత సందిగ్ధంలో పడ్డామే అలాంటిది ఆ రంగనాథుని దయవల్ల ఇంత తొందరగా సమస్యల వలయంలోంచి బైటపడ్డాము." అని కొంచెం సేపు ఆగి తిరిగి మొదలిట్టారు

ఈ దేశంలో మన నానిలాంటి యువకులు చాలమంది ఉన్నారు సుజాతా! అందే యువత నిద్రించలేదు అలాంటి యువకులను ప్రోత్సహించాలిగాని నిరుత్సాహ పర్చరాదు వాళ్ళది ఉడుకుతున్న రక్తమని, వాళ్ళ నిర్ణయాలు క్షణికావేశంతో ఆలోచనా రహితమైనవిగా ఊహించి మనం కొట్టిపారేయకూడదు. ఇలాంటి యువకులను వెనక్కు మరల్చే ప్రయత్నం చేసే మనలాంటి తల్లిదండ్రులున్నంతకాలం యువత నిద్రించే యుంటుంది. అందుకే మారవలసింది యువత కాదు. ముందు తల్లిదండ్రుల మనస్తత్వాలు మారాలి. వారి ద్వారా యువత మార్పు చెందాలి. ఇంతకీ నేను చెప్పేదేమిటంటే "తల్లిదండ్రులూ మారండి!" అని చాల భావావేశంతో చెప్పి భార్యవైపు చూసారు దశరథరామయ్యగారు.

ఆమె సాభిప్రాయంగా తలూపారు. □